511) పాడి

ప॥ హరి నారాయణ కృష్ణ అదివో మావిన్నపము। తరవాతిమాట నీవే తలచుకోవయ్యా॥

చ॥ సడిబడ్డనాతలపు చక్కగాక వుండినాను। వొడయడవు నీకృప వొగి జక్కనే।
గుడిగొన్న యేరెంత కొంకరవంకరలైనా। పుడమికి లోగొనకపోవునటవయ్యా॥

చ॥ కాయకపునాభక్తి కడు గొంచమైనాను। ఆయపునీవరములు అతిఘనమే।
యేయెడ గుడి గొంచమయిన గుడిలోదేవుని-। కాయడ మహిమ ఘనమందురు గదవయ్యా॥

చ॥ శ్రీవేంకటేశ నన్ను జింతింపక నేనుండినా। జీవాంతరాత్ముడవై చేకొంటి నీవే।
ఆవటించి కీలుబొమ్మ అచేతనమై యుండినా। ఆవేళ సూత్రధారు డాడించు గదవయ్యా॥